# లారీల కొరత కాంటాలు ఆలస్యం



**ప్రజాపక్షం/తిప్పర్తి :** మండలంలో16 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 5 పిఏసిఎస్ ఉండగా రోజుకు 40పైగా లారీలు అవసరం ఉండగా కనీసం 20 లారీలు కూడా రాకపోవడంతో కాంటాలు వేసిన బస్తాలు నిలిచిపోయాయి.కాంటాలు కావడం లేదు. క్వింటాకు రెండున్నర కేజీలు కోత విధించిన దిగుమతిలో జాప్యం చేస్తున్న మిల్లర్లు ధాన్యం కొనుగోలు ప్రారంభమై సుమారు 20 రోజులు అయినప్పటికీ ఇప్పటివరకు ట్రక్ సీట్లు గాని ట్యాబు ఎంట్రీలు చేయకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు వేగవంతం చేయాలనిరైతులు కోరుతున్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 26 ఏప్రిల్ , 2026 | పేజీలు : 06




## మ్యాపింగ్ పనులు నత్తనడకపై సబ్ కలెక్టర్ ఆగ్రహం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్పెషల్ సమ్మర్ ఇంటెన్సివ్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా మ్యాపింగ్ పనులు నత్తనడకగా చేయడం పట్ల సబ్ కలెక్టర్ నారాణ్అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కార్యాలయంలో నిర్వహించిన ఎన్యూమరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 50శాతం జరగగా పట్టణంలో అతి తక్కువ జరిగిందని, పోలింగ్ కేంద్రాల పరిదిలో 1,2,3 శాతం మాత్రమే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలుమార్లు అవగాహన కల్పించినా తీరు మారడం లేదని అన్నారు. పది రోజుల్లో కనీసం 70శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. మే నెల సెలవుల్లో కూడా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, సీడీపీవో మమత, మెప్మా టీఎంసీ బక్కయ్య తదితరులు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. రైతులు వడ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరలను పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రంలో లారీ కొరత, గన్ని బ్యాగుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులు తెచ్చిన వడ్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ముందే ఆరబెట్టుకొని తేమ శాతం లేకుండా తీసుకొచ్చినట్లయితే మద్దతు ధరతో పాటు వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట తహశీల్దార్ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



### వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు

## విద్యార్థులకు సమ్మర్ కోచింగ్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజా పాల ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న మల్టిపుల్ ఈవెంట్స్ లో పాల్గొని విద్యార్థులు రాణించాలని రాష్ట్ర మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ బి.సైదులు అన్నారు.శనివారం అయన జిల్లా కేంద్రంలో ఉన్న కనగల్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయలో ఉమ్మడి నల్లగొండ,మహబూబ్ నగర్ జిల్లాల బీసీ గురుకుల పాఠశాలలు, హాస్టల్ల విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా విద్యతో పాటు,వివిధ రకాల వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ ద్వారా వివిధ రకాల కార్యక్రమాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కేవలం ఒకటి,రెండు అంశాలపై మాత్రమే విద్యార్థులు పాల్గొనే వారని, కానీ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో అన్ని రకాల ఈవెంట్స్ లో సమ్మర్ కోచింగ్ శిక్షణ ఇస్తున్నట్టు ఆయన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ,ఏదైనా ఒక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని, అది భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆ నైపుణ్యం ద్వారా ఉద్యోగాలు సైతం పొందవచ్చని అన్నారు .అందువల్ల విద్యార్థులు విద్యను అభ్యసిస్తూనే ఏదైనా అంశంలో స్వీయ శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు.కాగా ఈనెల 24 నుండి మే 8 వరకు నిర్వహిస్తున్న ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా క్రాఫ్ట్స్, గేమ్స్, స్పోర్ట్స్, కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది.బీసీ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ స్వప్న,డిసిఓ సంధ్యారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ వలిగొండ మండల సమితి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారం నుండి మార్కెట్లోకి ధాన్యం రావడం జరిగింది. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని బయో సీడ్స్ రైతులు పెట్టడం వలన 110 రోజులకు రావలసిన పంట 130 రోజులకు రావటం జరుగుతున్నది, ఒకపక్క అకాల వర్షాలు రావడం వలన రైతులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. మార్కెట్ ఇన్చార్జిల విషయంపై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకోవడం వలన గ్రామాలలో ఉద్రిక్తమైన పరిస్థితులు నెలకొన్నాయి అధికారి పార్టీ వారికి మార్కెట్ ఇన్చార్జి ఉండాలని స్వార్థంతో వ్యవహరించడం ఎమ్మెల్యే తీరు సరైంది కాదని అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పంట కోసుకున్న తర్వాత కల్లాల వద్దనే పడిగాపులు కాచుకోవాల్సి వస్తుందని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతు సంఘం మండల కార్యదర్శి నరిగె యాదయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సలగంజి కృష్ణ కుమార్, కట్ల యాదగిరి, యాస జనార్దన్ రెడ్డి, దొండ నరసయ్య, పాలకూర రఘుపతి, ఏనుగుల రాములు, గ్రామ మొదటి వార్డు సభ్యులు లక్ష్మ మ్మ, రైతులు గాజుల మల్ల య్యా, పోలబోయిన సత్తయ్య, రావుల యాదయ్య, సలిగంజి నరసింహా, సలిగంజి ఆంజనేయులు పాల్గొన్నారు.





## జనగణన ప్రారంభం -స్వీయ నమోదు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా చేపట్టబడుతున్న జనగణన కార్యక్రమం భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర తెలిపారు. దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనలో జనగణన కీలక పాత్ర పోషించనున్నందున ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 342 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేయగా, ప్రతి 800 మంది జనాభాకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించారు. ఈ మేరకు మొత్తం 377 మంది ఎన్యూమరేటర్లు, 63 మంది సూపర్వైజర్లు విధుల్లో పాల్గొంటున్నారు.జనగణనకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు మూడు విడతలుగా నిర్వహించారు. మొదటి విడత ఏప్రిల్ 18 నుండి 21 వరకు, రెండవ విడత ఏప్రిల్ 23 నుండి 25 వరకు, మూడవ విడత ఏప్రిల్ 27 నుండి 29 వరకు నిర్వహించనున్నారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే స్థానిక ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు లేదా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ముత్యాలమ్మ గుడి సమీపంలో విషాదం

### బైక్ ప్రమాదంలో ఒకరు మృతి: ఇద్దరికి తీవ్ర గాయాలు





**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ వద్ద శనివారం వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం విషాదానికి దారి తీసింది. స్థానిక ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం, దండిగుల శ్రీను (41),దండిగుల మహేష్,సొంపంగి శివ ముగ్గురు ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నారని స్థానిక , ముత్యాలమ్మ గుడి సమీపంలోని మూలమల వద్ద వాహనం అదుపుతప్పి రహదారి పక్కనున్న గోడను ఢీ కొట్టడంతో ప్రమాదంలో దండిగుల శ్రీను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడని.అతనితో పాటు ఉన్న ఇద్దరికీ గాయాలు కావడంతో పోలీసులు స్థానిక కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని మృతుడు దండిగుల శ్రీను వృత్తి కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఆయన స్వగ్రామం ప్రస్తుతం అతను నల్లగొండ జిల్లా చర్లగౌరారం ప్రాంతంలో నివసిస్తున్నా డు. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఘటనపై కేసు న మోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ ముత్తయ్య పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/డిండి;** శనివారం ఉదయం మండలంలోని సింగరాజుపల్లి గ్రామం నుండి అశోక్ లీలాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న దాదాపు 20 క్వింటాళ్ళ రేషన్ బియాన్ని నమ్మదగిని సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.




## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పొట్ట బత్తుల జయమ్మ వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోమటిరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంచం రమణమ్మ సోమయ్య, గ్రామ కార్యదర్శి బి. రమేష్, నాయకులు కొడదల లింగయ్య, యల్మకంటి జానయ్య, చప్పిడి సోమిరెడ్డి, ఘర్షకోటి వెంకన్న, కృష్ణారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ వీరేశం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాదులో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ,మంజూరు చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు . దీనిపై సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు బాచ్చుపల్లి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

**ప్రజాపక్షం/త్రిపురారం:** విద్యుత్ షాక్‌తో మూడు గేదెలు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ని మాటూరు గ్రామ పంచాయితీ పరిధిలోని దుబ్బ తండ గ్రామానికి చెందిన వాంకుడోత్ సర్దార్, వాంకుడోత్ హేమ నాయక్, వాంకుడోత్ రాంబాబులకు చెందిన పాడి గేదెలు గుడి తండ సమీపంలో ముని దేవుడి గుడి వద్ద వ్యవసాయ మోటార్లకు వెళ్లే విద్యుత్ తీగల తగలడంతో గేదెలు అక్కడిక్కడికే మృతి చెందాయి. అంజనపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ శశికళ పరిశీలించారు. ఒక్కొక్క గేద విలువ సుమారు 60 వేల రూపాయల విలువ ఉంటుందని బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేసే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.



# మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని 32వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా అత్యధిక మెజార్టీతో గెలిచి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నిక కావడంతో యెలిశాల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆంజనేయ స్వామి విగ్రహ జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ డివిజన్ నుండి కార్పొరేటర్ గా ఎన్నికై నగర తొలి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించడం అందరికీ ఎంతోగర్వకారణంగా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు . దిన దినాభివృద్ధి చెందుతున్న నల్లగొండ నగరం బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి పదంలో ముందుకు సాగుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొండకిండి సత్తిరెడ్డి, కోటగిరి దైవాదీనం, బచ్చు మురళి,కాపర్తి లక్ష్మీ నరసయ్య,తల్లం వెంకటేశం శివకోటి నెహ్రూ,రంగా విద్యాసాగర్, లింగాల సోమయ్య, వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళ సర్పంచిపై కుల వివక్షత పంజ




**ప్రజాపక్షం/మునుగోడు :** మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో దళిత ఎస్సిమహిళ సర్పంచ్ సింగపంగా లక్ష్మమ్మ పై కుల వివక్షత పేరుతో, అంటరాని వారిగా అవమానిస్తూ గ్రామంలోని ఒక వర్గం అధికార బలముతో పెత్తందారి పోగడలు పోతూ సర్పంచ్‌కి ఏలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామంలో గ్రామ పండగలు నిర్వహిస్తున్నారని శనివారం స్థానిక తహసీల్దార్ నరేష్,ఎంపీడీవో యుగంధర్‌కి సర్పంచ్ సింగపంగ లక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తను సర్పంచ్ గా ఎన్నిక అయినప్పటి నుంచి వివిధ కార్యక్రమాలలో వివక్ష చూపుతున్నారని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఈనెల 26వ తారీఖున శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాలకు నాకు ఎలాంటి సమాచారం లేకుండానే బ్రహ్మోత్సవాల తారీకును నిర్ణయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎలాంటి శుభకార్యాలకు పిలవకుండా ఎస్సి మహిళ సర్పంచ్ అయినందుకు నన్ను అన్ని రకాలుగా కుల వివక్ష చూపుతూ అవమానపరుస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డ్ మెంబర్ అయితగోని యాదయ్య,అఖిలపక్ష నాయకులు సింగపంగా ఎల్లయ్య,మాదరబోయిన పరమేష్,సింగపంగా జయకృష్ణ,కట్ల లింగస్వామి,సింగపంగా అశోక్,సింగపంగా నరేష్, సింగపంగా మధుకర్,పగిళ్ల సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

## కమలా నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రి పరిశుభ్రత, సేవలపై కాయకల్ప దృష్టి



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో శనివారం కాయకల్ప బృందం సమగ్ర పరిశీలన చేపట్టింది. ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతను అంచనా వేసే ఈ వార్షిక ప్రక్రియలో భాగంగా ఆసుపత్రి శానిటేషన్ నిర్వహణ, పరిశుభ్రత ప్రమాణాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం వంటి అంశాలను నిపుణుల బృందం సవివరంగా పరిశీలించింది.మూడు నెలల క్రితం ఇదే ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం ప్రాథమిక అంచనాల్లో సానుకూలతను నమోదు చేయగా, ఈసారి ఫాలోఅప్ పరిశీలనలో ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. టీం లీడర్ డాక్టర్ చంద్ర కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ఆసుపత్రి వార్డులు, ఆపరేషన్ థియేటర్, పోస్ట్‌మార్టం గది, ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు అందుతున్న సేవల నాణ్యతపై ప్రత్యక్షంగా అభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంలో కాయకల్ప బృంద సభ్యులు అభిషేక్, భార్గవ్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరికృష్ణ, ఆర్ఎంఓ భాను ప్రసాద్, డాక్టర్ జయంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ బిటి3 విత్తనాల నిర్మూలనకు విత్తన టాస్క్‌ఫోర్స్ టీం ఎప్పుడు పర్యవేక్షిస్తుంది



**ప్రజాపక్షం/మునగాల:** మండలంలో విత్తనాలు, ఎరువుల టాస్క్‌ఫోర్స్ టీమ్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, తహసిల్దార్ సరిత, మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎరువుల, విత్తన దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిటి3, నకిలీ, అక్రమ విత్తనాల నిర్మూలనపై సమర్థవంతంగా టాస్క్‌ఫోర్స్ టీం పనిచేస్తుందని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లైసెన్స్ ఉన్న డీలర్ల ద్వారా మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తెల్లటి బట్ట సంచుల్లో, లేబుల్ లేకుండా ప్యాక్ చేసినవి, అసలు కంపెనీ ప్యాకెట్లను అనుకరించి వదులుగా అమ్మేవి కొనుగోలు చేయవద్దని అన్నారు. ప్రభుత్వం నిషేధించబడిన బిటి3 పత్తి విత్తనాలు అమ్మేవారు కొనుగోలు చేసిన రైతులు చట్టరిత్యానేరం అవుతుందని అన్నారు. విత్తనాలు కొనుగోలుకు బిల్ తప్పని సరిగా తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఎవరైన నకిలీ విత్తనాలు అమ్మేవారు కొనేవారు ఉన్నట్లయితే తగు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, డీలర్ రాజేష్, ఎఇవోలు పాల్గొన్నారు.

## నేడు గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవాలు భాగంగా శుక్రవారం నుంచి వివిధ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఉదయం గణపతి పూజ, పుణ్యా వాచనము,అభిషేకాలంకరణ, పూర్ణాహుతి,బలిహరణ,కుంభారాధన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తూ అనంతరం ఉదయం 10:50 లకు శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగానిర్వహించనున్నారు.మధ్యాహ్నం భక్తులకు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు హాజరుకానున్నారు.స్వామివారి పట్టణంలో ఊరేగింపునిర్వహించనున్నారు.

## ఆలయ పునర్ నిర్మాణానికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని అవంతీపురం గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి భావంతో ముక్తి మార్గాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ శరత్‌బాబు, జయశంకర్, రామ్మూర్తి, బొప్పన రామకోటేశ్వర్, శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సొంతింటి కల నెరవేరుతుంది



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో పస్తాం శ్రీను,సంధ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో గుమ్ముల పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటితో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గంలో 3500 ఇండ్లు, పట్టణంలో 650 ఇండ్లు మంజూరు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,34 డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, నాయకులు దోనాల నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ రెడ్డి సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మండలంలోని రాములబండ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు,ఆ గ్రా మ మాజీ సర్పంచ్ బొబ్బలి మహేందర్ రెడ్డి వర్ధంతి ని పురస్కరించుకొని శనివారం అయ న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చామకూరి శంకర్ మాట్లాడుతూ మహేందర్ రెడ్డి రాములబండ గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కూడా నిరంతరం పాటుపడ్డారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలుకరాజు బిక్షంపాల్గొన్నారు.



## నీటి శుద్ధి ప్లాంట్ పరిశీలన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని అవంతీపురం గ్రామంలో గల మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్లాంట్‌ను కాంగ్రెస్ జిల్లా నాయకులు చిలుకూరి బాలకృష్ణ, మున్సిపల్ డీఈ వెంకన్న, వాటర్ టెక్నికల్ సభ్యులతో కలిసి శనివారం పరిశీలించారు. నీటి శుద్ధి ఫిల్టర్ యంత్రాన్ని, ప్రజలకు అందిస్తున్న తాగునీటి నాణ్యత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి ప్రవాహం, శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరుగుతున్న విధానం, తాగునీటి పీహెచ్ స్థాయి వంటి అంశాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలని అధికారులకు సూచించారు.

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మంగారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకుడు రాగిరెడ్డి మంగారెడ్డి ఎన్నికయ్యారు. ఈనెల 23, 24, 25తేదీల్లో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు సంఘం రాష్ట్ర మహాసభలో ఆయనను రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై తన వంతుగా నిరంతరం కృషి చేస్తానన్నారు.

## త్వరలో లింగబాచ్య గుడి నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గిరిజనులు ఆరాధ్యంగా పూజించే లింగబాచ్య గుడి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం పట్టణ సమీపంలోని ప్రకాశ్‌నగర్‌లో గల లింగబాచ్యా దేవాలయం వద్ద నిర్మాణ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతోపాటు రంగారెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, గుంటూరు జిల్లాలకు చెందిన పూజారులు దేవాలయ నిర్మాణంలో కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆంగోతు చక్రినాయక్, నాయకులు భీమ్లానాయక్, సాంబనాయక్, మంగ్యానాయక్, దశరధనాయక్, పాండునాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్ నాయక్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## నేటి నుండి దుర్గామాత వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామంలో గల శ్రీ విజయ కనక దుర్గాదేవి దేవాలయంలో ఈనెల 26, 27 తేదీలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత చైర్మన్ ముసుకు స్టాలిన్ రెడ్డి, అధ్యక్షుడు కోమటిరెడ్డి కిరణ్ తెలిపారు.వార్షికోత్సవ వేడుకలకు భక్తులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని వెంకటాద్రిపాలెం రెవెన్యూ గ్రామ పరిధిలోని జంకుతండాలో సర్వే నెం.50లో గల తన భూమిలో 14గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పట్టాదారుడు తెడ్ల శ్రీకాంత్ అధికారులను కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమకు నాయనమ్మ తెడ్ల సక్కుబాయి (వారసత్వంగా) రెండు ఎకరాల భూమి ఉండగా ఒక ఎకరం భూమిని 2013లో విక్రయించడం జరిగిందన్నారు. మరో ఎకరం భూమి తన పేరు మీద ఉందని, ఆ ఎకరం భూమిలో జంకుతండాకు చెందిన ఎక్సైజ్ శాఖ ఉన్నత ఉద్యోగితోపాటు వాళ్ల అన్నదమ్ములు ధనావత్ మంగ్యా, మోతిలాల్, ఫకీరా, సైదా, రామారావు, రాంబాబులు అక్రమంగా 14గుంటల భూమిని ఆక్రమించుకోని గడ్డివాము వేశారన్నారు. తన భూమిలో గడ్డివాము ఎందుకు వేశారని వెళ్లి అడగగా తనను బెదిరిస్తున్నారని, వారి వద్ద భూమి సంబంధించిన ఎలాంటి ఆధారాలు, కాగితాలు లేవన్నారు. బోగస్ పత్రాలను సృష్టించి తన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. భూమిని ఆక్రమించుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్, మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నా భూమిలో అక్రమంగా వేసిన గడ్డివామును తొలగించి, తన భూమిని తనకు అప్పగించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై ఈనెల 27న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భూమి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలు భాగస్వాములు కావాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శనివారం జాతీయ స్థాయిలో పారిశుధ్య విధానంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2025/26 కార్యక్రమంలో భాగంగా అవైర్‌నెస్‌లో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బందితో బైక్ ర్యాలీ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి పిఎస్ఆర్ సెంటర్ రాఘవ ప్లాజా, శంకర్ విలాస్ నుండి కొత్త బస్టాండ్ తిరిగి మహాత్మా గాంధీ విగ్రహం నుండి రైతు బజారు ముందు గల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ప్రజలు తమ ఇండ్ల నుండి వెలుబడు చెత్తను తడి పొడి, హానికరం చెత్తను వేరు చేసి మున్సిపాలిటికి వాహనాలకు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ యండి షఫీఉల్లా, కౌన్సిలర్లు సంద్రపాటి విజయ్‌కుమార్, వల్దాసు లక్ష్మి శ్రీనివాస్, బానోతు సైదులు, గండూరి రమేష్, మున్సిపల్ ఇఇ కిరణ్, డిఇ సత్యారావు, మేనేజర్ బుచ్చిబాబు, శానటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిపిఓ సోమయ్య, ఆర్ఓ కళ్యాణిపాల్గొన్నారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి




**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ సూచించారు. శనివారం మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో నిర్వహించిన సమగ్ర ఎరువుల యాజమాన్యం అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రైతులు తమ నేల స్వభావాన్ని తెలుసుకోకుండా రసాయన ఎరువులు వాడటం వల్ల సాగు ఖర్చులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూసార పరీక్షల ద్వారా నేలలోని పోషకాలతోపాటు చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చున్నారు. తద్వారా అవసరమైన మేరకే ఎరువులు వాడుతూ భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. శాస్త్రీయ పద్ధతిలో మట్టి నమూనాలను సేకరించి గడ్డిపల్లి కెవికె కేంద్రానికి పంపితే, పరీక్షలు నిర్వహించి రైతులకు భూ ఆరోగ్య పత్రాలు అందజేస్తామని వెల్లడించారు. మట్టి నమూనాల సేకరణపై అవగాహన కోసం రైతులు 7893989055 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్, గ్రామ సర్పంచ్ సుందరి రామారావు, పంచాయితీ కార్యదర్శి గీతరాణి, ఏఈఓ శ్రావణి, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## కోదండరామ్ ఎమ్మెల్సీగా నియమితులవడం పట్ల హర్షం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రొఫసర్ కోదండరామ్ మరోసారి ఎమ్మెల్సీగా నియమితులవడం పట్ల తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కోదండరామ్ వంటి పెద్దలకు చట్టసభల్లో ప్రజా సమస్యలను వినిపించే అవకాశం రావడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజా హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడికి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం రావడం ప్రజలకు మేలు చేస్తుందన్నారు. అలాగే కోదండరామ్‌కి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి పట్టవా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాక విద్యార్థులు చేసుకుంటున్న ఆత్మహత్యలు ప్రభుత్వానికి పట్టవా అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాసి మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని చెప్తున్నాయని, ఇటు కోర్టులు కూడా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిందేనని ప్రభుత్వాలు ఇచ్చినప్పుడు తీసుకోండని అంటున్నాయన్నారు. హైకోర్టులో రాష్ట్ర ప్ఠభుత్వం సరైన వాదనలు వినిపించకపోవడంతో ఇలాంటి తీర్పు వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి ఫీజు బకాయిలన్నింటిని విడుదల చేస్తారో లేకపోతే గద్దె దిగుతారో ఆలోచించుకోవాలన్నారు

## మన వివరాలు.. మనమే నమోదు

**స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు**

**ప్రజాపక్షం/నకిరేకల్:** 2027 జనాభా లెక్కల స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్)కు ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్, నకిరేకల్, కట్టంగూరు ఎంపీడీవో లు వై.వెంకటేశ్వరరావు, పెరమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. జిల్లా, గ్రామం/పట్టణం, పిన్‌కోడ్ నమోదు చేసి, మొబైల్‌లో లొకేషన్ ఆన్ చేసి ఇంటి వద్ద మ్యాప్‌లో గుర్తు పెట్టాలన్నారు. అనంతరం ఇల్లు, కుటుంబానికి సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సబ్మిట్ చేయాలని తెలిపారు. సబ్మిట్ అనంతరం cH'తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడీ వస్తుందని, దానిని భద్రపరుచుకోవాలని సూచించారు. మే 11 తర్వాత ఇంటికి వచ్చే గణన అధికారికి ఆ ఐడీ చూపిస్తే నమోదు ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ‘మన సమాచారం.. మనమే నమోదు'తో స్వయంగా వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆశ్రిత రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి ఒకసారి నీరు నిలువ లేకుండా డ్రైడే పాటించాలన్నారు. దోమల నివారణకు దోహదపడినట్లయితే ఎలాంటి రోగాల బారిన పడకుండా కాపాడబడుతారన్నారు. భారతదేశంలో 2030 నాటికి మలేరియా నిర్మూలన దేశంగా చేయగలం అనే ప్రేరణతో ముందుకు సాగాలనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సిహెచ్ఓ చరణ్ నాయక్, సూపర్‌వైజర్స్ చిన్ని, ఆనంద గౌడ్, సీతా రామరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలి వేంద్రాన్ని ఏర్పాటు

**ప్రజాపక్షం/చండూర్ :** మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో టిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రామ్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం బొబ్బల మురళి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నకిరేకంటి లింగస్వామి గౌడ్,పిన్నింటి నరేందర్ రెడ్డి,చెరుకు లింగయ్య,పేసర్ల హరీష్,కొడతం కిరణ్ కుమార్ రెడ్డిగారు,పోలె రవి,ఇరిగి శివ ముక్కాముల సైదులు పాల్గొన్నారు.



## 30లోపు పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ

**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ మున్సిపల్ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ నెల 30లోపు పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందవచ్చని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్ శనివారం తెలిపారు. తెలంగాణ పురపాలిక చట్టం2019 సెక్షన్ 100 ప్రకారం 2026/27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏప్రిల్ 30లోపు చెల్లించిన వారికి 'ఎర్లీ బర్డ్' పథకం కింద 5శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించాలని సూచించారు.

## జనగణన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భారత ప్రభుత్వం చేపట్టిన జనగణనలో భాగంగా పట్టణ ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ కోరారు. జనగణన అధికారిక వెబ్ సైట్‌లో లాగిన్ అయి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలన్నారు. మే 11 నుంచి జూన్ 9వరకు ఎన్యూమరేటర్లు ఇండ్ల వద్దకు వచ్చి 33 అంశాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని, పట్టణ ప్రజలు సహకరించి వివరాలు అందచేయాలన్నారు. జనగణన తదితర అంశాలను నివృత్తి చేసుకునేందుకు ప్రజలు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## నేడు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఘట్టుప్పలకు రాక

**ప్రజాపక్షం/చండూరు/గట్టుప్పల** : సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆదివారం గట్టుపల్ లో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం గట్టుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ సీనియర్ నాయకులు,అమరజీవి పెద్దగోని యాదయ్య స్తూపావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈకార్యక్రమంలోసిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ గట్టుప్పల మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ పార్టీ శ్రేణులను కోరారు.

## మే2 వరకు చేయూత ఆసరా పింఛన్ల పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలోని తెలంగాణ ఆసరా పింఛన్ దారులకు ఈనెల 25 నుంచి మే2 తేదీ వరకు పోస్ట్ ఆఫీస్ ద్వారా పింఛన్లు బట్వాడా చేయనున్నట్లు జిల్లా గ్రామాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, కల్లుగీతి కార్మికులు, ఇతర ఒంటరి మహిళా పింఛన్ దారులు తమ పింఛన్ పొందాలని సూచించారు. పింఛన్ మొత్తాన్ని నేరుగా సంబంధిత పోస్టల్ శాఖ సిబ్బంది వారి వద్దకే పంపిణీ చేస్తారని,మధ్యవర్తులు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. పింఛన్ పొందడానికి ఎటువంటి నామినీ చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పింఛన్ మొత్తా నికి అదనంగా రూ.16 సహా ఎలాంటి రుసుములు చెల్లించవద్దని హెచ్చరించారు.ఎవరైనా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఎన్యుమరేటర్ల శిక్షణ పూర్తి

**ప్రజాపక్షం/మోతె** : జణగననలో భాగంగా ఈనెల 26 నుంచి మే 10 వరకు జరిగే గృహ గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్యుమరేటర్లకు శిక్షణ అందించడం జరిగిందని తహశీల్దార్ యం. వెంకన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలో శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటిని వదలకుండా గణన చేయాలన్నారు. డిటి పుష్ప, ఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌పిలు ముంత శ్రీనివాస్, చెరుకు సింహాద్రి పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నదానం



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామం స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం దేవాలయ కమిటి చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాసరావు దంపతులు అన్నదాన వితరణ నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ కమిటి చైర్మన్ మాట్లాడుతూ నేను కమిటి చైర్మన్‌గా ఎన్నికైన నాటి నుండి ప్రతి శనివారం ఎందరో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. దేవాలయ అభివృద్ధికి దాతల సహకారంతోనే ఎంతో అభివృద్ధి చెందిందని, ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, కమిటి సభ్యులు గోవిందరామారావు, కొర్ర తులసి, నాయకులు నరాల వెంకటేశ్వరరావు, ఎస్‌కె రంజాన్, పొలిశెట్టి కాంతారావు, రమేష్, పొలిశెట్టి శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడుతామని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. శనివారం గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్లుఎస్ డిఇ దేవబిక్షం, మీషన్ భగరీథ డిఇ అభినయ్, ఏఈ రవి నాయక్‌లను గ్రామానికి ఆహ్వానించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రాగునీటి పరిస్థితులు వారికి వివరించామన్నారు. బోరుబావులు, చేతిపంపులు, వాటర్‌ట్యాంక్‌లను అధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా బోర్లు, చేతిపంపులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు హాజరవుతానన్న మాజీ మంత్రి హరిష్‌రావు



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరుకావాలని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ పార్టీ శాసన సభ ఉపనేత తన్నీరు హరిష్‌రావును ఆహ్వానిస్తూ శనివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ లతో దేవాలయ కమిటి చైర్మన్ మాల్‌రెడ్డి ప్రతాపరెడ్డి, తిమ్మారెడ్డిగూడెం బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆయనకు ఆహ్వానపత్రికను అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి చైర్మన్ మాల్‌రెడ్డి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు మే 4వ తేదీ సోమవారం నుండి 6వ తేదీ బుధవారం వరకు నిర్వహించడం జరుగుతుందని, 6వ తేదీన దేవాలయ నందు స్వామి వారి నూతన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గోవింద రెడ్డి, నరేష్, సీతరామిరెడ్డి, సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, షేక్ సైదా పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు ఎండకు జాగ్రత్తలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఉపాధిహామీ కూలీలు పనిచేసే సమయంలో ఎండకు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ నాగునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బూర్గులతండాలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన కూలీలతో మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో కూలీలు జాగ్రత్తలు పాటిస్తే మంచిగా ఉంటుందన్నారు. కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కూలీలు ఉదయం ఏడు గంటలకే పనులకు వెళ్లాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, ఆశ వర్కర్ సౌజన్య, వార్డు మెంబర్ బంగారి నాగు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



## ప్రపంచ మలేరియా దినోత్సవం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించి, మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారిణి డాక్టర్ పున్న నాగిని మాట్లాడుతూ మలేరియా వ్యాధి రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ ఇంటిలోని పరిసరాలను, పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిహెచ్ వో సల్వాది శ్రీనివాస్, సూపర్‌వైజర్లు ధన మ్మ, వెంకటేశ్వర్లు, ఎఎన్ఎంలు రేణుక, సుని త, మమత, ఆశా కార్యకర్త పావని పాల్గొన్నారు.



## ఎన్నికలు లేకుండా నామినేటెడ్ పదవులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానంలో బాధ్యతలు అప్పగించాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బిఆర్‌ఎస్ నాయకులు, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు నిర్వహిస్తే ఓటమి తప్పదనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్‌కు ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సందీప్‌నాయక్, నరేందర్ నాయక్, బాలునాయక్, నాగునాయక్, గుగులోతు వెంకట్రామ్, కోటయ్య పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/చివ్వెంల** : కారు బైక్‌ను ఢీకొన్న ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని గుంపుల గ్రామంలోని 65వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంపుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ట రాజశేఖర్ రెడ్డి తండ్రి పిట్ట సత్తిరెడ్డి (60) ఉదయం 9 గంటల సమయంలో ఏపి24 ఏఎం 9569 బైక్‌పై వెళ్తుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న టిజి07 జె3456 నంబరు గల కారు ఆయనను ఢీ కొట్టడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. శంకర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో హైదరాబాద్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, బోయినపల్లి నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపుకు వెళ్తున్న విద్యార్థుల వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ గిరిజన వసతి గృహాల విద్యార్థుల కోసం ఈనెల 25 నుండి మే 09 వరకు (15) రోజుల పాటు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌కు విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్యాన్స్, సింగింగ్, కల్చరల్ యాక్టివిటిస్ యందు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు కె. లింగయ్య, కె. కవిత, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రియాంక, శివరాజ్, నాగరాజు, సైదా నాయక్, దేవ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం (నేడు) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి విద్యుత్ లైన్లకు అత్యవసర మరమ్మత్తులు చేపట్టడంతో పాటు, లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు పెన్‌పహాడ్, ఎమ్‌హెచ్‌క్యూ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

## బాలల భవిష్యత్తుకు పునాదులు



**ప్రజాపక్షం/మోతె** : అంగన్‌వాడీ కేంద్రాలు బాలల భవిష్యత్తుకు పునాదులని అంగన్‌వాడీ కేంద్రం టీచర్ డి. పద్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడికి వచ్చే చిన్నారుల తల్లులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు వివరించారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారంతో పాటు సంరక్షణ, బావోద్వేగ వికాసం వంటివి నేర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయకురాలు డి. సునీత, తల్లులు కళ్యాణి, భవాని, కిషోర బాలికలు పాల్గొన్నారు.



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేరేడుచర్ల పట్టణంలోని వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి మాత జయంతిని ఆర్యవైశ్యులు అడగగానే రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి జీవో విడుదల చేయడం సంతోషకరమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వా సుజాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి చెరకు రాము, కోశాధికారి చారగండ్ల వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలు ఎంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హుజూర్‌నగర్ పట్టణ ఎస్ఐ బండి మోహన్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని సాయి బాబా థియేటర్ రోడ్డులో ఏర్పాటు చేసిన పోకస్ అకాడమి 40 రోజుల ప్రైవేట్ శిక్షణ తరగతుల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులందరూ వేసవి సెలవుల్లో సమయం వృధా చేయకుండా రోజు రెండు గంటల వారి స్కిల్స్‌ను ఇంప్రూవ్ చేసుకుని వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్, టివి కి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ పయ్యావుల ప్రకాశ్, స్వాతి, గాబుల శ్రీను, సుధీర్, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖచ్చితమైన సమాచారం సేకరించాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఇళ్ల జాబితా గృహ గణనలో ఖచ్చితమైన సమాచారం సేకరించాలని గరిడేపల్లి తహసిల్దార్ స్రవంతి అన్నారు. శనివారం మండల పరిధిలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్‌వైజర్స్, ఎన్యుమరేటర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి మాట్లాడారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా మొదటి దశలో జరగనున్న ఇండ్ల జాబితా గృహ గణనలో ఆమె పాల్గొని మాట్లాడారు. మే 11 నుండి జూన్ 9వ వరకు జరగనున్న ఇళ్ల జాబితా గృహ గణనలో సమాచారాన్ని సేకరించి, జాతీయ అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములైనందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇంటికి వచ్చిన అధికారికి ఖచ్చితమైన సమాచారం అందించాలని, ఈ సమాచారం అంతా గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్లు గోదేశి దయాకర్, రణబోతు రవీందర్, అసిస్టెంట్ గణాంక అధికారి గోపి, టెక్నికల్ అసిస్టెంట్ అలీతో పాటు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని పద్మశాలి భవనంలో అఖిల బారత యాదవ్ మహాసభ నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు లింగమంతుల పెద్దగట్టు చైర్మన్ పోలేబోయిన నర్సయ్యయాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకయ్యయాదవ్, గొట్టె రామయ్యయాదవ్, యల్లావుల రాములు, జక్కుల శంభయ్య ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా జక్కుల మల్లయ్యయాదవ్, ఉపాధ్యక్షులుగా జడ సత్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల శంభయ్య యాదవ్, కోశాధికారిగా యల్లావుల రమేష్ యాదవ్ నియామకమయ్యారు. సహాయ కార్యదర్శులుగా సోమనబోయిన బాలరాజు, బత్తుల శంకర్, పండగ కొరివీరయ్య, మేకల ఆంజనేయులు, చింతల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా బొమ్మనబోయిన సైదులుయాదవ్ లను ఎన్నుకోవడం జరిగింది. యాదవ సమాజిక వర్గ బలోపేతానికి హక్కుల సాధనకు నూతన కమిటి కృషి చేయాలని కోరారు. తూముల వెంకన్న, కోడి లింగయాదవ్, చింతకాయ లింగయ్య పాల్గొన్నారు.

## కక్కిరేణి, రంగమ్మ గూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలంలోని కక్కిరేణి, రంగమ్మ గూడెం గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ ఎన్నారం రూట్ లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం జరిగి 7 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదని, మార్కెట్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అధికారులను కోరారు. అలాగే రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా పునరుద్ధరించాలని,అన్ని గ్రామాల సర్పంచ్ & పాలకవర్గం తీర్మానం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వేముల సైదులు, గ్రామశాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, నరసింహ, వెంకన్న, సైదులు, లింగుస్వామి పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న జడ్జిలు

**ప్రజాపక్షం/రామన్నపేట** : ఇంద్రపాలనగరంలో జరిగిన మండల న్యాయ సేవా అధికార సంస్థ మండల లీగల్ సర్వీస్ కమిటీ రామన్నపేట వారి ఆధ్వర్యంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సరిత, ప్రిన్సిపల్ జడ్జి శిరీష, సీపీడీఓ సమీరా పాల్గొని గ్రామప్రజలకు బాల్యవివాహాలు చేసుకోవడం వలన జరిగే నష్టాలు, భవిష్యత్ లో ఆరోగ్య పరంగా సంక్రమించే ఆరోగ్య సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహం చేసుకోవడం వలన న్యాయపరంగా ఎదురయ్యే సమస్యలు బాల్యవివాహం చేసుకున్న వారికి విధించే శిక్షలు 'ఫోక్సో' చట్టాల గురించి ప్రజలకు అంగన్వాడీ, ఆశ వర్కర్‌లకు అవగాహన కల్పించి, మీరు సమాజంలో ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఔట్ రిచ్ సంస్థ ద్వారా వచ్చిన భాగ్యలక్ష్మి మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలగురించి అవగాహన కల్పించారు.



అలాగే వారికి అందించే వైద్యం సదుపాయలగురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గర్దాస్ విక్రమ్ ప్యానెల్ సభ్యులు మామిడి వేంకట్ రెడ్డి, డేవిడ్, కోర్ట్ అటెండర్, పోలీస్ వారు, పంచాయతీ కార్యదర్శి రసూల్, అంగన్వాడీ సూపర్‌వైజర్, అంగన్వాడీ టీచర్‌లు, ఎంఎల్‌హెచ్ పి.జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్‌లు వడ్లకొండ లక్ష్మి పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు మందడి విధ్యాసాగర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ పాల్గొన్నారు.

## సత్తిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

**ప్రజాపక్షం/చివ్వెంల** ః మండలంలోని గుంపుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ట రాజశేఖర్ రెడ్డి తండ్రి పిట్ట సత్తిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం మరణవార్త తెలుసుకున్న సర్వోత్తమ్ రెడ్డి వారి స్వగ్రామానికి వెళ్ళి ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, కోతి గోపాల్ రెడ్డి, నాయకులు అబ్దుల్ రహీం, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కాసం లింగారెడ్డి, దుబ్బాక ప్రభాకర్ రెడ్డి, నాగు నాయక్ పాల్గొన్నారు.



## సైదులుగౌడ్ సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గన్‌మెన్ వల్లపుదాసు సైదులుగౌడ్ సేవలు మరువలేనివని సూర్యాపేట జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడా అనురాధ కిషన్‌రావు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆయన సంతాప కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు దేవరం అనిత ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పోలీస్ సంఘం నాయకులు బెల్లంకొండ రామచందర్‌గౌడ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



## వల్లాపురంలో కూరగాయల సంత

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో కూరగాయల సంతను గ్రామ సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని వల్లాపురంలో ఆమె మాట్లాడుతూ సంత వల్ల తాజా కూరగాయలు గ్రామ ప్రజలకు అందుబాటులో వచ్చాయని తెలిపారు. కూరగాయల అమ్మకందారులు, గ్రామస్తులు సంత ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సంతకు కావాల్సిన అన్ని మౌళిక వసతులను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో సంతకు వచ్చి సంత అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కిన్నెర నాగయ్య, ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు వల్లపురెడ్డి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గిరిజనులు భారీగా తరలిరావాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఓజో పౌండేషన్ అధినేత హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ అనేక మంది మన్ననలు పొందిన పిల్లుట్ల రఘు రేపు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గిరిజనులందరూ భారీగా తరలివచ్చి రఘు అన్న చేరికను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ అన్నారు. గరిడేపల్లిలో ఆయన మాట్లాడుతూ పిల్లుట్ల రఘు అనేక సేవా కార్యక్రమాలు చేసి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో యువత బడుగు, బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ అందరికి అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తను పలకరించే వ్యక్తి పిల్లుట్ల రఘు అని అన్నారు. రేపు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు నల్లగొండ జిల్లా అభివృద్ధిప్రధాత , సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్,హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అందరి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. గిరిజనులు, బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు.

## మలేరియా దినోత్సవం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఉపకేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శనివారం గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ ప్రజలు దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త, కంపచెట్లు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, జ్వరాలు రాకుండా దోమ తెరలు వాడలన్నారు. సిహెచ్‌వో నర్సింహా, హెచ్ఎస్ అంజయ్య, రమణ, బిల్ కలెక్టర్ వెంకన్న, ఎఎన్ఎం కవిత, అంజలి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

**ప్రజాపక్షం/రామన్నపేట** : ఇంటిముందు మురుగు నీటిని నిల్వ ఉంచకుండా, అపరిశుభ్రత నీటితో అనారోగ్యాల పాలు కాకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, ఎండాకాలంలో నీటిని వృధా చేయకుండా సక్రమంగా వాడుకోవాలని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రజలను కోరారు. గ్రామంలో బోటిమీదగూడెంలో స్థానిక వార్డు సభ్యుడు మేకల జలందర్‌తో కలసి ఇంటింటికి తిరిగి పలు సమస్యలు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నీటి సమస్య తలెత్తడంతో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలు నీటిని వృధాగా పోనీయకుండా ఆదా చేస్తూ అందరికీ సరిపోయే విధంగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవవార్డు సభ్యుడు మేకల జలంధర్, గ్రామపంచాయతీ సిబ్బంది బూడిద మారయ్య, బూడిద ముత్తయ్య, శిరీషాల స్వామి, కొమిరే తిరుమలేష్, శిరీషాల సుధీర్, శిరీషాల గణేష్, జంగం యాదయ్య, శిరీషాల సురేష్, మిర్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.





## శివాలయాన్ని సందర్శించిన సివిల్ జడ్జి, అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శ్రీ శంభు లింగేశ్వరస్వామి దేవాలయాన్ని సూర్యాపేట జిల్లా అదనపు కొలను పాక సీతారామారావు, హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ కుటుంబ సమేతంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ అర్చకులు, కార్యనిర్వాహణ అధికారి సాదరంగా ఆహ్వానించి స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, స్థానిక తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, మాజీ ఉత్సవ కమిటి సభ్యులు పెండ్లి లచ్చయ్య, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ, దనుంజయశర్మ పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మామిడి నరసింహ (43) కూలీ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాత్రి వడదెబ్బ తగలడంతో రాత్రి నిద్రిస్తున్న సమయంలో మృతి చెందాడు. నరసింహకు తల్లి, కూతురు ఉన్నారు. అర్వపల్లి ఎస్ఐ సైదులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎండ తీవ్రత పెరగడంతో ప్రజలు ఒకవైపు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## విత్తనాలు పంపిణీ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** గోపాలపురం గ్రామంలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్టీ కల్చర్ అధికారులు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట సాయిలు ముదిరాజ్, ఉపసర్పంచ్ కొండబోయిన శ్రీశైలం, వార్డ్ సభ్యులు కాశబోయిన కనకమ్మ, పుట్ట గీత, నారం కృష్ణవేణి, ఆర్ట్ కల్చర్ అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన తప్పులు లేకుండా చేపట్టాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** నేటి నుండి ప్రారంభమయ్యే జనగణలో తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి శోభా రాణి తెలిపారు. శనివారం బీబీనగర్ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2026 జనాభా లెక్కల సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎంపీఓ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/మునగాల:** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతరాం కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనంలో నిర్వహించిన ఏఐటియుసి మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమెరికా నగరంలో చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాటం చేస్తుండగా ఆనాటి పాలక ప్రభుత్వాలు కార్మికులపై జరిపిన కాల్పుల్లో నెలకొరిగిన కార్మికుల గుండెల్లో నుండి చిందిన రక్తం నుండే పుట్టింది ఎర్రజెండా అని, ఆనాటి నుండి కార్మిక దినోత్సవంగా మేడే ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 1న నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, దుస్సా కరుణాకర్ పాల్గొన్నారు.

# 27న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో మండల కమిటీ సమావేశం తూటి వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతితిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న కానీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా సమస్యలు, స్థానిక సమస్యలు అలాగే ఉన్నాయని, వాటి అమలు కోసం ఎన్నికైన ప్రజాప్రతినిధులు చొరవ చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరిగే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్రజా సమస్యల పరిష్కారం కొరకై ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, తూటి విజయలక్ష్మి , నరేష్ ,ఐలమ్మ పాల్గొన్నారు.

# పరిపాలన అభివృద్ధిలో మహిళల పాత్రపై రెండో రోజు శిక్షణ





**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మహిళలకు స్థానిక పరిపాలనలో వారి భాగస్వామ్యం, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాల్లో వారి పాత్ర, గ్రామ అభివృద్ధిలో మహిళల ప్రాధాన్యత వంటి అంశాలపై నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రెండవ రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయి సమస్యలను గుర్తించడం, పరిష్కార మార్గాలను ఆవిష్కరించడం, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి విషయాల్లో ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. మహిళలు స్వయం సమాఖ్యల ద్వారా సామాజిక మార్పు సాధించగలరని శిక్షణదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, తిమ్మాపురం సర్పంచులు బి.ధన లక్ష్మి , కే.లక్ష్మ మ్మ, వార్డు మెంబర్స్ నోముల రజిత, రంగ సంధ్యారాణి, తవిటి శైలజ, బోస్కో సేవ కేంద్రం లీడ్ రీజినల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఏ.శిరీష, వాలంటీర్లు జ్యోతి, రేణుక, సులోచన, సరిత, మధుసూదన్ రెడ్డి, నీడ్స్, ఎస్ఈఎస్ సంస్థల నిర్వాహకులు కె.శ్రీశైలం, వి.సోమనర్సయ్య పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల పరిధిలోని వైకుంఠాపురం, జానలదిన్నె గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపిడివో సోమసుందర్‌రెడ్డికి సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున వినతిపత్రం అందజేశారు. ఇంటి అసెస్మెంట్ కాపీలకు యాజమాని దగ్గర అక్రమ వసూలకి పాల్పడ్డాడని, స్పెషల్ ఆఫీసర్ పాలనలో నిధుల దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు ఉన్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

## సిఎంకు సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారితో అన్నారు.

## ఉదయ్ గౌడ్‌కు సుదగాని హరిశంకర్ పరామర్శ

**ప్రజాపక్షం/మోటకొండూరు :** గౌడ సంఘం యువజన నాయకులు పంతంగి ఉదయ్ కిరణ్ గౌడ్ తాత పంతంగి మస్తాన్ గౌడ్ ఇటీవల మృతి చెందగా మస్తాన్ గౌడ్ చిత్రపటానికి సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరి శంకర్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉదయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, సుదగాని ఉదయ కిరణ్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, చందేపల్లి ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, హరినాథ్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్, శంకరాచారి, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేకు వినతి పత్రం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో యాదవ సంఘం భవనం మంజూరు చేయాలని కోరుతూ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా బీమనపల్లి గ్రామంలో యాదవ సంఘ కార్యకలాపాలు నిర్వహించేందుకు, సమావేశాలు ఏర్పాటు చేసేందుకు భవనం అవసరమని ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అనిరెడ్డి జగన్ రెడ్డి, పోచంపల్లి మల్లికార్జున యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని లక్ష్మీ దేవిగూడా, రామనగుండ్ల తండా, ఎర్రబెట్టి తండా, పెద్ద పలుకు తండా, గుర్రాలదండి, జంపల్లి గ్రామాలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర రూ.500 బోనస్ పొందాలని కోరారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేసిందని ఐకెపి కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జంగారెడ్డి తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగలి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, ఏపీఎం మీనా పాల్గొన్నారు.

## దుశ్చర్ల పై దాడికి ఖండన



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** పర్యావరణ ప్రేమికుడు జలసాధన సమితి ఉద్యమ నాయకుడు ఫ్లోరైడ్ నివారణ కోసం జీవితాంతం ఉద్యమం చేస్తున్న దుశ్చర్ల సత్యనారాయణ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయనను తెలంగాణ రాష్ట్ర గీతా కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రముఖ కవి రచయిత జయరాజ్, తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ మాజీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల పరామర్శ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని మానాయికుంట గ్రామానికి చెందిన బోడ లింగయ్య (70) తెలంగాణ ఉద్యమకారుడు అనారోగ్యంతో మృతి చెందడంతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి శనివారం మృతుడు లింగయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి తల్లి ఎల్లమ్మ ఇటీవల మృతి చెందడంతో. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.